# ఆయన మనకు లేఖనమును అనుగ్రహించాడు: వ్యాఖ్యానమునకు పునాదులు

ఆరవ పాఠము

## అర్థమును కనుగొనుట

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం .......... 1
మార్గదర్శకాలు .......... 2
రచయిత .......... 4
పత్రము .......... 6
శ్రోతలు .......... 9
పరస్పరాధారితము .......... 12
సారాంశములు .......... 17
వాక్యభాగము యొక్క సంక్లిష్టత .......... 18
వ్యాఖ్యాత యొక్క విశేషత .......... 21
శ్రోతల యొక్క అవసరతలు .......... 24
ముగింపు .......... 26



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఆయన మనకు లేఖనమును అనుగ్రహించాడు:
# వ్యాఖ్యానమునకు పునాదులు

ఆరవ పాఠము

అర్థమును కనుగొనుట

## ఉపోద్ఘాతం

తమ అధ్యాపకులు తమ కొరకు పడుతున్న శ్రమను పిల్లలు చాలాసార్లు గుర్తించరు. వారికి అనేక నూతన విషయములను నేర్పుటకు వారి అధ్యాపకులు చాలా కష్టపడతారు. అయితే చాలాసార్లు, యౌవ్వన విద్యార్థులు వారు చేయు ప్రతి పనిని బట్టి సణుగుతుంటారు మరియు ఫిర్యాదులు చేస్తుంటారు. అవును, పెద్దలముగా మనము బాల్యములో మన అధ్యాపకులను జ్ఞాపకము చేసుకొని, వారు మనకు పాఠములను నేర్పినప్పుడు వారు వాటిని ఎంత చక్కగా బోధించారో అర్థము చేసుకుంటాము. వారు మన కొరకు చేసిన కష్టమును బట్టి మనము వారికి కృతజ్ఞులముగా ఉంటాము. అయితే దీనిని గూర్చి మీరు ఆలోచించినప్పుడు, మన బాల్యపు పాఠములు అనుదినము మన జీవితాలలో మనకు నేర్పిన అనేక విషయములను బట్టి మనము మరి ఎక్కువ కృతజ్ఞులమైయుండాలి. అనేక విధాలుగా, లేఖనము యొక్క అర్థము విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది. లేఖనము యొక్క అర్థమును మనంతట మనమే కనుగొనునట్లు దేవుడు మనలను విడిచిపెట్టలేదు. మనకు సహాయము చేయుటకు ఆయన మనకు మార్గదర్శకాలను అనుగ్రహించాడు. అయితే దీనిని మించి, మనము జీవితములలో ముందుకు కొనసాగుచుండగా, మనము బైబిలును మరలా మరలా చదివి దానిలోని అర్థమును గూర్చి మరింత నేర్చుకోవచ్చు అనునది బైబిలులో అత్యంత విశేషమైన విషయమైయున్నది.

*ఆయన మనకు లేఖనమును అనుగ్రహించాడు: వ్యాఖ్యానమునకు పునాదులు అను మన పాఠ్యక్రమములో* ఇది ఆరవ పాఠము మరియు దీనికి, "అర్థమును కనుగొనుట" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, లేఖనము యొక్క వాస్తవిక అర్థమును కనుగొనుటలో మనకు సహాయము చేయగల కొన్ని వ్యాఖ్యానశాస్త్ర వ్యూహములమీద దృష్టిపెడదాము.

బైబిలులోని అర్థమును కనుగొను ప్రక్రియలో లెక్కలేనన్ని కారకములు ఉన్నాయి. అయితే మన ఉద్దేశ్యముల కొరకు, మనము కేవలం రెండు విషయముల మీద మాత్రమే దృష్టిపెడదాము. మొదటిగా, బైబిలు భాగము యొక్క ప్రాముఖ్యతను బయలుపరచుటలో సహాయము చేయు కొన్ని ప్రాముఖ్యమైన మార్గదర్శకాలను గూర్చి మాట్లాడదాము. మరియు రెండవదిగా, ఆ అర్థములో నుండి పలు సారాంశములను వెలికితీయుట యొక్క విలువను చూద్దాము. ముందుగా లేఖన అర్థము వైపుకు మనలను నడిపించు కొన్ని మార్గదర్శకాలను మనము చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# మార్గదర్శకాలు

మునుపటి పాఠములో, తమ సామాన్య వ్యాఖ్యానశాస్త్ర వ్యూహమును నేటి ఇవాంజెలికల్ క్రైస్తవులు వ్యాకరణ-చారిత్రిక పద్ధతి అని పిలుస్తారని మనము ప్రస్తావించాము. ఇప్పుడు, ఈ పదజాలము ఈ మధ్య కాలమునకు చెందినది, కాని ఇది సంఘ చరిత్ర అంతటిలో, ముఖ్యముగా సంస్కరణ కాలములో కనిపించిన ఒక పద్ధతికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఫలితంగా వ్యాకరణ-చారిత్రిక పద్ధతి లేఖనము యొక్క వ్యాకరణము దృష్ట్యా — దాని పేజీలలో వ్రాయబడియున్న విషయములు — మరియు దాని ప్రాచీన చారిత్రిక నేపథ్యము దృష్ట్యా, ముఖ్యముగా దాని మానవ రచయితలు మరియు శ్రోతల దృష్ట్యా లేఖనము యొక్క అర్థమును కనుగొనుటకు ప్రయత్నిస్తుంది. వ్యాకరణ మరియు చారిత్రిక కారకములు లేఖన అర్థమును కనుగొనుటకు మార్గదర్శకాలుగా పని చేస్తాయి.

ఈ పాఠములో, లేఖనములోని వాక్యభాగము యొక్క ప్రాముఖ్యతను బయలుపరచుటలో సహాయపడు మూడు ప్రధానమైన మార్గదర్శకాలను చూద్దాము: వాక్యభాగము యొక్క రచయిత, స్వయంగా పత్రము, మరియు వాక్యభాగమును పొందుకున్న వాస్తవిక శ్రోతలు.

పరిశుద్ధాత్మ లేఖనములోని రచనలను ప్రేరేపించినప్పుడు, ఆయన రచయితల యొక్క తలాంతులను మరియు వ్యక్తిత్వాలను ఉపయోగించుకున్నాడు. కాబట్టి, రచయితలను గూర్చి నేర్చుకొనుట వారు వ్రాసిన విషయములను అర్థము చేసుకొనుటలో మనకు సహాయము చేయగలదు.

పరిశుద్ధాత్మ ప్రతి పుస్తకమును ఒక సంపూర్ణ సంగ్రహముగా రచించాడు, మరియు ప్రతి వాక్య భాగమును దాని యొక్క వ్యాకరణ మరియు సాహిత్య సందర్భములో అర్థము చేసుకొనుటకు కావలసినన్ని వ్రాతపూర్వక విషయములను అనుగ్రహించాడు. కాబట్టి, పత్రములో దాని యొక్క వాక్యభాగములను వ్యాఖ్యానించుటకు కావలసిన సాహిత్య నేపథ్యమును కలిగియుంటుంది కాబట్టి, అది స్వయంగా మన వ్యాఖ్యానమునకు మార్గదర్శకమును ఇస్తుంది.

మరియు ఆత్మ ప్రేరేపించిన గ్రంథములు వాస్తవిక శ్రోతలకు అర్థమగునట్లు మరియు వారి జీవితములకు ఔచిత్యముగా ఉండునట్లు ఆయన చూచుకున్నాడు. కాబట్టి, దాని వాస్తవిక శ్రోతల యొక్క గుర్తింపులను మరియు జీవితములను విశదీకరించుట ద్వార లేఖన అర్థమును గూర్చి మనము కొన్ని విషయములను నేర్చుకోవచ్చు.

ఒక వ్యక్తి రెస్టారెంటులో క్రిందపడియున్న ఒక కాగితమును కనుగొన్నాడు అని అనుకోండి. ఆ కాగితము మీద కేవలం ఒక్క మాట మాత్రమే ఉన్నది: "సహాయం చెయ్యండి!" అతడు ఆ కాగితములో వ్రాసియున్న దాని యొక్క అర్థము ఏమిటో కనుగొనుటకు తనతో కూడా ఉన్న స్నేహితులతో చర్చించాడు. అయితే వారికి ఏమి అర్థము కాలేదు. "దీనిలో ఇంకా కొన్ని వివరాలు ఉంటే బాగుండేది" అని అతడు ఫిర్యాదు చేశాడు. "దీనిని ఎవరు వ్రాశారో తెలిస్తే బాగుంటుంది" అని మరొక వ్యక్తి అన్నాడు. "ఈ సందేశం ఎవరికి వ్రాయబడిందో తెలిస్తే చాలా బాగుండేది" అని మరొక స్నేహితుడు వ్యాఖ్యానించాడు. వాస్తవం ఏమిటంటే, ఆ

కాగితంలోని సందేశమునకు అనేక అర్థములు ఉండవచ్చు. అది మరొక టేబుల్ మీద పిల్లలు ఆడుచున్న ఆటలో భాగము కావచ్చు. అది మెనూ విషయములో సహాయము కొరకు ఒక విన్నపము కావచ్చు. అది ఒక తీవ్రమైన సమస్యలో ఉన్న ఒకరు సహాయము కొరకు చేసిన విజ్ఞాపన కావచ్చు. తదుపరి మార్గదర్శకము లేకుండా, ఆ కాగితములోని సందేశమును ఆ వ్యక్తి మరియు అతని స్నేహితులు ఏ విధంగాను అర్థము చేసుకొనియుండేవారు కారు.

బైబిలు విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది. దాని రచయితలు మరియు శ్రోతలను గూర్చి మనకు అవగాహన లేనప్పుడు, లేక వాటి యొక్క విస్తృత నేపథ్యమును గూర్చి అవగాహన లేకుండా మనము వాక్యభాగములను చదువునప్పుడు, బైబిలు ఉద్దేశించిన అర్థము మనకు అస్పష్టముగా ఉంటుంది. అయితే రచయితను గూర్చి, పత్రమును గూర్చి లేక శ్రోతలను గూర్చి మనము పొందుకొను జ్ఞానము మన లేఖన అవగాహనను పెంపొందింపజేయు శక్తిని కలిగియున్నది అనునది శుభవార్త.

> మనము అధ్యయనము చేయుచున్న లేఖనముల యొక్క వ్యాకరణ మరియు చారిత్రిక నేపథ్యమును మనము పరిగణలోనికి తీసుకోకపోతే, మనము ఇంతకు ముందు ఊహించు విషయముల వెలుగులో వాటిని చదువుతాము. ఉదాహరణకు, మరియు ఇది కొంతమందికి వింతగా అనిపించవచ్చు, కాని తిరిగి జన్మించుటను గూర్చి, లేక పైనుండి జన్మించుటను గూర్చి యేసు మాట్లాడినప్పుడు, దానిని కొంతమంది పునర్జన్మ అని అర్థము చేసుకుంటారు. తిరిగి జన్మించుట అనగా, అక్షరార్థంగా మరలా జన్మించుట, అనగా ఒక విధముగా తల్లి గర్భములోనికి మరలా ప్రవేశించుట కాదుగాని, వేరొకని గర్భములోనికి రెండవసారి ప్రవేశించుట అయ్యున్నది, ఈ వాక్యభాగములో నీకొదేము దీనిని తప్పుగా అర్థము చేసుకున్నాడు. కాబట్టి వ్యాకరణ భావనను, సాహిత్య నేపథ్యమును మనము అర్థము చేసుకోవాలి. అలా చేయుటలో, కొంత చారిత్రిక నేపథ్యము సహాయపడుతుంది. ఉదాహరణకు, యూదులు తిరిగి జన్మించుటను గూర్చి మాట్లాడినప్పుడు, వారు సాధారణంగా ఒక అన్యుడు యూదా మతమును పుచ్చుకొనుట అని దానిని అర్థము చేసుకునేవారు. అయితే ఇది ఇశ్రాయేలులోని ఒక బోధకునికి అర్థము కాలేదు. దేవుని ప్రజలలో భాగము కూడా కాని ఒక వ్యక్తితో వ్యవహరించబడు విధముగా తనతో ఎందుకు వ్యవహరించబడుతుంది? అయితే ఇది తరువాత యోహాను 8లో విస్తృత నేపథ్యమును ఉపయోగిస్తూ యేసు చెప్పిన మాటలను పోలియున్నది, అక్కడ ప్రజలు దేవుని పిల్లలు అయ్యేంత వరకు అపవాది పిల్లలుగా ఉంటారు అని ఆయన చెప్పాడు, కాబట్టి ఒక వ్యక్తి ఆత్మీయముగా తిరిగి జన్మించవలసియుంటుంది. మరియు బైబిలులో ఉన్న అనేక ఇతర ఉదాహరణలను మీరు చూడవచ్చు, ఎందుకంటే, మరొకసారి, లేఖనములో ప్రతిదానికి సాంస్కృతిక నేపథ్యము మరియు వ్యాకరణ నేపథ్యము ఉన్నది. లేఖనమంతా అన్ని కాలముల

> కొరకు ఇవ్వబడినది, కాని పరిస్థితులను, మరియు అది మాట్లాడిన నేపథ్యములను కూడా మనము గుర్తించాలి, తద్వారా నియమములను, అనగా ఇతర నేపథ్యములకు మనము అనువర్తించదగు సార్వత్రిక మరియు నిత్య నియమములను మనము గుర్తించవచ్చు.
>
> — డా. క్రైగ్ ఎస్. కీనర్

> వ్యాకరణ లేక చారిత్రిక నేపథ్యమును గూర్చి మంచి అవగాహన కలిగియుండుట బైబిలు అధ్యయనములో అనేక విషయములను నేర్చుకొనుటనట్లు ఆధునిక పాఠకునికి సహాయపడుతుంది అని మేము నమ్ముచున్నాము. ఇప్పుడు అవును, ఎలాంటి విద్యా లేకుండా, బైబిలు మినహా ఏ ఇతర సహాయము లేకుండా మీరు బైబిలును చదవవచ్చు మరియు ఆధునిక యుగములో మనకు అందుబాటులో ఉన్న అదనపు బైబిలు పరికరములు మరియు వనరులు లేకుండా వాక్యభాగ అర్థమును మనము గ్రహించవచ్చు అని అనేక శతాబ్దములుగా క్రైస్తవులు నమ్మారు. అయితే ఏది ఏమైనా, పేరాలు మరియు వాక్యములు అమర్చబడిన విధానమును అర్థము చేసుకొనుట మరియు వాక్యభాగములు వ్రాయబడిన నేపథ్యమును అర్థము చేసుకొనుట పాఠకునికి గొప్ప స్పష్టతను మరియు గొప్ప అవగాహనను కలిగిస్తుంది.
>
> — డా. సైమన్ విబర్ట్

బైబిలు భాగము యొక్క ప్రాముఖ్యతను బయలుపరచు మార్గదర్శకములను గూర్చిన మన సంభాషణ నాలుగు భాగములుగా విభాగించబడుతుంది. ప్రతి మార్గదర్శకమును దగ్గరగా పరిశీలిస్తూ ఆరంభిద్దాము: రచయిత, పత్రము, మరియు శ్రోతలు. వారి పరస్పరాధారితమును విశదీకరిస్తు ఈ విభాగమును మనము ముగిద్దాము. ముందుగా రచయిత ఇచ్చు మార్గదర్శకమును చూద్దాము.

## రచయిత

ఒక లేఖన భాగము యొక్క మానవ రచయితను మనము పరిగణించిన ప్రతిసారి, మనము అన్ని రకముల ప్రశ్నలకు జవాబిచ్చుటకు సిద్ధముగా ఉండాలి. మొదటిగా, మనము రచయిత యొక్క గుర్తింపును తెలుసుకోవాలని కోరతాము. అతడు ఎవరు? కొన్నిసార్లు, లేఖనములు పలు గ్రంథముల యొక్క రచయితలను పేరు ఇచ్చుట ద్వారా గుర్తిస్తాయి. ఉదాహరణకు, పాత నిబంధన గ్రంథములైన ఆమోసు మరియు యెషయా సూటిగా ప్రవక్తలైన ఆమోసు మరియు యెషయాలకు ఆపాదించబడినవి. పేతురు మరియు పౌలు వ్రాసిన క్రొత్త నిబంధన పత్రికలు ఈ అపొస్తలులు వాటి యొక్క రచయితలు అని స్పష్టముగా

నివేదిస్తాయి. అయితే అదే సమయములో, పాత మరియు క్రొత్త నిబంధనలలో న్యాయాధిపతులు మరియు రాజులు, అపొస్తలుల కార్యములు మరియు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక వంటి అనేక గ్రంథములు అనామధేయముగా ఉన్నాయి. ఇట్టి సందర్భాలలో, కర్తృత్వమును గూర్చి కొన్ని సామాన్య గమనికలతో మనము సరిపెట్టుకోవలసియుంటుంది. అయితే ఏది ఏమైనా, ఎంతో కొంత వరకు, సాధారణ చారిత్రిక పరిశోధన మరియు స్వయంగా లేఖనములు కూడా ప్రతి బైబిలు రచయిత కొరకు ఒక ప్రొఫైల్ ను సృష్టించుటలో మనకు సహాయపడతాయి. ఇలాంటి ప్రశ్నలను గూర్చి మనము ఎల్లప్పుడూ కొన్ని మెళకువలను పొందుకోవచ్చు: దేవుని ప్రజల మధ్య రచయిత ఎలాంటి బాధ్యతను కలిగియున్నాడు? అతని విశేషమైన ఆసక్తులు ఏమిటి? ఎలాంటి భావనలు, ప్రవర్తనలు మరియు భావోద్వేగములను అతడు తన గ్రంథములో ఉద్ఘాటించాడు? మరియు బైబిలు రచయితను గూర్చి మనము ఎరిగియున్న ప్రతి విషయము లేఖనము యొక్క అర్థమును కనుగొను లక్ష్యమునకు మనలను సమీపముగా తీసుకొనివెళ్తుంది.

రచయితను గూర్చి మనము కలిగియుండు జ్ఞానము మన వ్యాఖ్యాన ప్రయత్నముల మీద చూపు ప్రభావమును యోహాను 3:16 యొక్క రచయిత మీద దృష్టిపెడుతూ పరిగణిద్దాము. ఈ సుపరిచితమైన వచనములో మనము ఈ మాటలను చదువుతాము:

> **దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16).**

యోహాను సువార్తను యాకోబు సహోదరుడు, జబదయి కుమారుడైన అపొస్తలుడైన యోహాను వ్రాశాడు. అతడు యేసు సన్నిహితులలో ఒకడు మరియు ఆదిమ క్రైస్తవ సమాజములో విశ్వాసమునకు ఆధారమైయున్నాడు. యోహాను సువార్తతో పాటు, అతడు క్రొత్త నిబంధనలో మరొక నాలుగు పుస్తకములను వ్రాశాడు: 1 యోహాను, 2 యోహాను, 3 యోహాను మరియు ప్రకటన గ్రంథము. అతని గ్రంథముల నుండి, మత్తయి, మార్కు మరియు లూకా వంటి ఇతరులు యోహానును గూర్చి చెప్పిన విషయముల నుండి యోహాను నమ్మకములను గూర్చి మరియు ఆ నమ్మకములను అతడు తన శ్రోతలకు వ్యక్తపరచిన విధానమును గూర్చి మనము ఒక ఉపయోగకరమైన అవగాహనను పొందుకోవచ్చు. ఉదాహరణకు, యోహాను 20:31లో, తన సువార్తను వ్రాయుట వెనుక ఉన్న ఉద్దేశ్యమును యోహాను వ్యక్తపరిచాడు. అతడు తన శ్రోతలకు ఇలా వ్రాశాడు:

> **యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:31).**

"యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు [వారు] జీవము పొందు[నట్లును]" తన పాఠకులకు పిలుపునిచ్చుట యోహాను యొక్క ముఖ్య ఉద్దేశమైయుండెను అని ఈ వాక్యభాగము స్పష్టము చేస్తుంది.

రచయిత మరియు అతని ఉద్దేశ్యమును గూర్చి మనము కొంత అవగాహనను పొందినప్పుడు, యోహాను 3:16లో కూడా ఈ రెండింతల లక్ష్యమును చూచుట అంత కష్టమనిపించదు.

యోహాను 3:15లో ముగించబడిన యేసు మాటలకు యోహాను ఇచ్చిన వ్యాఖ్యలకు యోహాను 3:16 ఆరంభమైయున్నది అని అనేకమంది ఆధునిక అనువాద సంపాదకులు పరిగణిస్తారు. యోహాను 3:16లోని మొదటి భాగము ఇలా సెలవిస్తుంది, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారుని ... అనుగ్రహించెను." వచనములోని ఈ భాగము యోహాను 20:31లోని మొదటి భాగమునకు అనుసంధానముగా ఉన్నది: "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును." మరియు యోహాను 3:16లోని రెండవ భాగము ఇలా సెలవిస్తుంది: "కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందు[ను]." వచనములోని ఈ భాగము యోహాను 20:31లోని రెండవ భాగమునకు అనుసంధానముగా ఉన్నది: "నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లు..."

ఈ సమాంతరతలను గుర్తించుట ఒక సహస్రాబ్దిగా అనేకమంది వ్యాఖ్యాతలు గుర్తించిన విషయమును నిర్ధారిస్తుంది. ఈ వాక్యభాగము కేవలం వాస్తవిక, చారిత్రిక కథనముగా మాత్రమే ఉండకూడదు అని యోహాను ఉద్దేశించాడు. దేవుడు తన విశేషమైన కుమారుడైన యేసును అనుగ్రహించాడు అను చారిత్రిక సత్యము యోహానుకు ప్రాముఖ్యమైనదేగాని, ఇక్కడ ఆ విషయము ప్రస్తావించుట వెనుక అతడు కలిగియున్న అసలు ఉద్దేశ్యము నిత్య జీవము పొందుటకు క్రీస్తునందు రక్షించబడు విశ్వాసము కలిగియుండునట్లు తన శ్రోతలకు పిలుపునిచ్చుట అయ్యున్నది. ఇక్కడ మనము చూడదగినట్లు, యోహాను యొక్క ఉద్దేశ్యము మరియు నమ్మకములను అర్థము చేసుకొనుట, అతని సువార్తను మరింత ఉత్తమమైన రీతిలో వ్యాఖ్యానించుటలో మనకు సహాయపడుతుంది.

లేఖన అర్థమునకు మార్గదర్శకముగా రచయిత మీద ఆధారపడుటలో ఉన్న లాభములను పరిగణించాము కాబట్టి, ఇప్పుడు బైబిలు పత్రము మీద మనము దృష్టిపెడదాము.

## పత్రము

మనము ఉపయోగించు పత్రము అను పదములో మనము అధ్యయనము చేయు వాక్యభాగము యొక్క లక్షణములన్ని భాగమైయుంటాయి, అనగా దాని పదజాలము, వ్యాకరణము, భాషా భాగములు, వాక్య నిర్మాణము, అధికారిక నిర్మాణము, దాని వాదన యొక్క ఆకారము, చుట్టూ ఉన్న సాహిత్య నేపథ్యము, మొదలగునవి. లేఖనమును బాధ్యతాయుతముగా వ్యాఖ్యానించుటకు, ప్రేరేపించబడిన రచయిత వ్రాసిన వాస్తవిక మాటలను మరియు పదబంధములను మనము దగ్గరగా పరిశీలించాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఒక బైబిలు పత్రమును విశదీకరించుచున్నప్పుడు మనము జ్ఞాపకముంచుకోవలసిన ఒక ప్రాముఖ్యమైన విషయము ఏమనగా, అది దాని అర్థమును పలు పరిమాణములలో వ్యక్తపరుస్తుంది. ఇప్పుడు, ఈ విభిన్నమైన అర్థములు పలు శైలులలో పలు విధముగా ఉంటాయి, కాని సామాన్యముగా, అర్థము పదాంశముల ద్వారా వ్యక్తపరచబడుతుంది, మరియు ఇది ఏకవచనము, బహువచనము మరియు క్రియా కాలములను సూచించు పదములలోని చిన్న లక్షణములైయున్నాయి. పదముల ద్వారా, అలాసే పదబంధములు, ఉపవాక్యాలు, వాక్యాలు, గద్యభాగములో పద్దులు, మరియు పద్యభాగములో చరణాల ద్వారా అర్థము తెలియపరచబడుతుంది. పూర్ణ కథనములు, ఉపన్యాసములు లేక నియమనిబంధనలు వంటి పెద్ద భాగములు మరియు పుస్తకములన్నీ కూడా అర్థము కలిగియున్న యూనిట్లుగా ఉన్నాయి. మరియు ఆసక్తికరముగా, చిన్న యూనిట్ల అర్థము పెద్ద యూనిట్ల వెలుగులో స్పష్టమవుతుంది. మరియు పెద్ద యూనిట్ల యొక్క అర్థము చిన్న యూనిట్ల వెలుగులో స్పష్టమవుతుంది. కాబట్టి, ఒక బైబిలు పత్రము మనలను దాని అర్థము వైపుకు మార్గనిర్దేశనము చేయు విధానమును మనము చూడాలనుకున్న ప్రతిసారి, ఈ స్థాయిలన్నిటిలో దానిని విశదీకరించుటకు మనము సిద్ధముగా ఉండాలి.

దీనిని ఉదహరించుటకు, మనము అనేకసార్లు అపార్థము చేసుకొను యోహాను 3:16లోని ఒక కోణమును చూద్దాము.

మనము ఇంతకు ముందు చూసినట్లు, యోహాను 3:16 "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను..." అను మాటలతో ఆరంభమవుతుంది. ఇవాంజెలికల్ క్రైస్తవులు ఈ మాటను సహజంగా ఈ విధంగా అర్థము చేసుకుంటారు: "దేవుడు లోకమును ఎంత గొప్పగా ప్రేమించాడు అంటే..." "దేవుడు లోకమును ఎంత ప్రియముగా ప్రేమించాడు అంటే..." లేక "దేవుడు లోకమును ఎంతో ఎక్కువగా ప్రేమించాడు కాబట్టి..." యోహాను 3:16లోని ఆరంభ మాటలను గూర్చిన ఈ అవగాహన ఎంత కాలముగా ఉనికిలో ఉందో మరియు ఎంత ప్రచిలితమైయ్యింది అంటే, యోహాను "ఎంతో" అను మాటను "ఎంతో గొప్పగా," "ఎంతో ప్రియముగా," లేక "ఎంతో ఎక్కువగా" అను అర్థమునిచ్చునట్లు ఉద్దేశించాడా లేదా అని మనము ప్రశ్నించము. అయితే మనము యోహాను 3:16ను విస్తృత నేపథ్యములో పరిగణించినప్పుడు, "ఎంతో" అను పదము యొక్క అర్థము ఇది కాదు అని స్పష్టమవుతుంది.

ఆరంభించుటకు, "ఎంతో" అను పదము గ్రీకు పదమైన *హౌటోస్* అను పదము యొక్క అనువాదమైయున్నది. గ్రీకు సర్వనామము అప్పుడప్పుడు "ఎంతో గొప్పగా" లేక "ఎంతో ఎక్కువగా" అను అర్థమును ఇస్తుందిగాని, "కాబట్టి", "ఈ విధంగా," లేక "ఈ రకముగా" అను అర్థమునిచ్చు విధముగా ఈ పదము మరి ఎక్కువగా ఉపయోగించబడింది. యోహాను 3:16లో ఈ పదము ఈ విధంగానే ఉపయోగించబడింది అని చూచుటకు 16వ వచనములో యోహాను ఉపయోగించిన "ఎంతో" అను పదమును దాని ముందు వచనములతో పోల్చుదాము. యోహాను 3:14-15 ఇలా సెలవిస్తుంది:

> **అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, ఆలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడవలెను (యోహాను 3:14-15).**

ఈ వచనములలో యేసు "అరణ్యములో మోషే సర్పమును ఎత్తిన" సమయమును మరియు "మనుష్యకుమారుడు" — స్వయంగా యేసు — "ఎత్తబడు" సమయమును పోల్చుతున్నాడు.

15వ వచనములో, యేసు సంఖ్యా. 21:4-9ను సంబోధిస్తున్నాడు, అక్కడ అరణ్యములో వారికి విరోధముగా విషసర్పములను పంపుట ద్వారా దేవుడు ఇశ్రాయేలును శిక్షించాడు. ఇశ్రాయేలు ప్రజలు విమోచన కొరకు విలపించారు. మరియు దేవుని ఆజ్ఞ ప్రకారం, మోషే ఒక ఇత్తడి సర్పమును చేసి, దానిని ఒక కర్ర మీద ఉంచి, సర్పమును గాలిలోకి ఎత్తాడు, మరియు ఆ ఇత్తడి సర్పమును చూచిన ప్రతి ఇశ్రాయేలీయుడు స్వస్థత పొందెను. ఈ ఉదాహరణ ద్వారా, ఆయన ఎత్తబడుచుండగా, ప్రతి చోట ఆయనను ఆశ్రయించిన ప్రజలందరు దేవుని తీర్పు నుండి రక్షించబడతారు.

"మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, ఆలాగే ... మనుష్యకుమారుడు ఎత్తబడవలెను" అని ఇక్కడ యేసు చెప్పిన మాటను గమనించుట చాలా ప్రాముఖ్యమైయున్నది. ఈ పోలికలో, ఇక్కడ "ఆలాగే" అని అనువదించబడిన గ్రీకు పదము 16వ వచనము యొక్క ఆరంభములో ఉపయోగించబడిన *హౌటోస్* ఒకే పదమైయున్నది. సర్పము ఏలాగు ఎత్తబడెనో, "ఆలాగే" లేక "అదే విధముగా" మనుష్యకుమారుడు ఎత్తబడవలెను. మరియు యోహాను ఈ పోలికను తీసుకొని 16వ వచనములో ఉపయోగించాడు.

ప్రభావవంతముగా, యోహాను *హౌటోస్* అను పదమును పునరావృతం చేసి మోషే సర్పమును ఎత్తుటను గూర్చి మరొక పోలికను చేశాడు. కాని 16వ వచనములో, మోషే చేసిన కార్యము మరియు తన ఏకైక కుమారుని అనుగ్రహించినప్పుడు దేవుడు చేసిన కార్యము మధ్య పోలిక చూపబడినది. లేక దీనిని మనము ఇలా చెప్పవచ్చు, "అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో ... *ఆలాగే* దేవుడు లోకమును ప్రేమించెను [మరియు] ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

బైబిలు భాగము యొక్క పత్రమును పరిగణించుట దాని అర్థమును గ్రహించుటలో మనకు సహాయము చేస్తుంది అని ఈ ఉదాహరణ కొంత వరకు కనుపరుస్తుంది.

రచయిత మరియు పత్రము వ్యాఖ్యానము కొరకు ఉపయోగకరమైన మార్గదర్శకములుగా సహాయపడు విధానమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, మూడవ మార్గదర్శకముగా శ్రోతలను పరిగణించుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## శ్రోతలు

> **ఒక బైబిలు గ్రంథము వ్రాయబడిన చారిత్రిక నేపథ్యమును అర్థము చేసుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే, ఒక విశేషమైన సమయములో ఒక విశేషమైన వ్యక్తితో, వారి చుట్టూ ఉన్న లోకమును బట్టి వారు కలిగియున్న చింతలను మరియు అవసరతలను, వారి భయములను మరియు వారి నిరీక్షణలను పరిగణలోనికి తీసుకొని తన ప్రజలతో మాట్లాడాలని దేవుడు నిర్ణయించుకొనుట బైబిలు సాహిత్యము యొక్క విశేషత అయ్యున్నది. తనను తాను బయలుపరచుకొనుటకు దేవుడు వారితో ఈ విధంగా మాట్లాడాడు, మరియు మనము ఆ సందేశములో భాగమైయుండి, వారి చారిత్రిక సందర్భానుసారముగా దానిని ధ్యానించి మనము దానిని స్వీకరించవలసియున్నది.**
>
> — డా. స్కాట్ రెడ్డ్

ఒక లేఖన భాగములోని వాస్తవిక శ్రోతలను మనము పరిగణించిన ప్రతిసారి, మనము అన్ని రకముల ప్రశ్నలను అడుగుటకు సిద్ధముగా ఉండాలి. మొదటిగా, మనము శ్రోతల యొక్క గుర్తింపును తెలుసుకోవాలని ఆశిస్తాము. వారు ఎవరు? కొన్నిసార్లు, ఆ శ్రోతలు ఎవరో మనకు లేఖనములు స్పష్టముగా చెబుతాయి. ఉదాహరణకు, క్రొత్త నిబంధనలోని ఒక పత్రిక అయిన రోమీయులకు వ్రాసిన పత్రిక రోమా పట్టణములో నివసించుచున్న క్రైస్తవుల కొరకు వ్రాయబడియున్నదని ఆ పత్రిక గుర్తిస్తుంది. గలతీ పత్రిక గలతీయలోని సంఘములు దాని శ్రోతలు అని గుర్తిస్తుంది. అయితే అదే సమయములో, పాత మరియు క్రొత్త నిబంధనలలో అనేక పుస్తకములు వాటి శ్రోతలను సూటిగా గుర్తించవు. ఇట్టి సందర్భములలో, మనము పరోక్షమైన ఆధారముల మీద స్థిరపడాలి. ఏది ఏమైనా, ఎంతో కొంత వరకు, వాస్తవిక శ్రోతల యొక్క సాధారణ ప్రొఫైల్ ను సృష్టించుటలో మనలను బలపరచుటకు సాధారణ చారిత్రిక పరిశోధన మరియు స్వయంగా లేఖనములు ఎల్లప్పుడూ మనలను బలపరుస్తాయి. ఇట్టి ప్రశ్నలకు జవాబిచ్చుటకు మనము వీలైనంత కృషి చెయ్యాలి: శ్రోతలు ఎక్కడ నివసించారు? వారి చారిత్రిక పరిస్థితులు ఏవి? వారు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు? వారు ఎట్టి భావనాత్మక, ప్రవర్తనాత్మక మరియు భావోద్వేగాత్మక అవసరతలు కలిగియున్నారు? వాస్తవిక శ్రోతలను గూర్చి మనము ఎరిగియుండు ప్రతి విషయము లేఖన అర్థమును కనుగొనుట వైపుకు మనలను నడిపిస్తుంది.

లేఖన రచనలో వాస్తవిక శ్రోతలు యొక్క కృషి ప్రత్యక్షముగా లేనప్పటికీ, బైబిలు రచయితలు వాస్తవిక మరియు తదుపరి శ్రోతలను మనస్సులో ఉంచుకొని తమ పుస్తకములు సంకలనం చేశారు. వారు కొందరి కొరకు ప్రత్యక్షముగా వ్రాశారు, కాని పరోక్షముగా వారి పుస్తకములను చదివేవారి కొరకు కూడా వారు వ్రాశారు. ఎందుకంటే, వారు లేఖనములను మొదటిగా వ్రాసినప్పుడు కేవలం కొంతమంది మాత్రమే అక్షరాస్యత

కలిగియుండేవారు. కాబట్టి, తమ పుస్తకములను అనేకమంది అందుకొని చదువుతారు అని బైబిలు రచయితలు ఊహించలేదు. అయినను, ప్రాథమిక మరియు ద్వితీయ వాస్తవిక శ్రోతలను గూర్చి మనము ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, అంత ఉత్తమమైన రీతిలో మనము బైబిలు భాగముల యొక్క వాస్తవిక అర్థమును పరిశోధించవచ్చు.

ఒక బైబిలు గ్రంథము యొక్క వాస్తవిక శ్రోతలను దృష్టిలో ఉంచుకోవలసిన ప్రాముఖ్యతను ఉదాహరించుటకు మరొకసారి యోహాను సువార్తను చూద్దాము. యోహాను సువార్త విషయములో, యోహాను యొక్క ప్రాథమిక మరియు ద్వితీయ శ్రోతలను గూర్చి మనము పరోక్షమైన రుజువుల మీద ఆధారపడాలి. ఒక విషయం ఏమిటంటే, యోహాను చాలాసార్లు పాలస్తీనాలోని సంప్రదాయములను వివరించవలసిన అవసరతను గ్రహించాడు. సమరయ స్త్రీతో యేసు చేసిన సంభాషణను వివరిస్తూ యోహాను 4:9లో అతడు వ్రాసిన మాటలను వినండి:

> ఆ సమరయ స్త్రీ [యేసుతో]–యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని యేలాగు అడుగుచున్నావని ఆయనతో చెప్పెను. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు (యోహాను 4:9).

తన శ్రోతలలో కొందరికైనా యూదులు మరియు సమరయుల మధ్య ఉన్న భేదమును గూర్చి తెలియదు అని యోహాను యొక్క వ్యాఖ్య సూచించుచున్నట్లు అనిపిస్తుంది. కాబట్టి, ఆ ఆచారములను గూర్చి అవగాహన ఉన్న పాలస్తీనాలో ఉన్న ప్రజలకు యోహాను వ్రాస్తున్నాడు అని నమ్ముట చాలా కష్టమనిపిస్తుంది. వాస్తవానికి, యోహాను శ్రోతలలో కొంతమందైనా అన్యులు అయ్యుండవచ్చు ఎందుకంటే కనీసం రెండు సందర్భాలలో — 1:41 మరియు 4:25లో — గ్రీకు పదమైన క్రిష్టోస్ హెబ్రీ పదమైన "మెస్సీయ"కు సమాంతర పదము అని వివరించు అవసరతను అతడు గ్రహించాడు. మరొక ఉదాహరణగా, యోహాను 9:22లో యోహాను యొక్క వ్యాఖ్యలను వినండి:

> ఆయన క్రీస్తు అని యెవరైనను ఒప్పుకొనినయెడల వానిని సమాజమందిరములోనుండి వెలి వేతుమని యూదులు అంతకుమునుపు నిర్ణయించుకొని యుండిరి (యోహాను 9:22).

ఈ వాక్యభాగములో, "సమాజమందిరములో నుండి వెలివేయుట" యూదుల సమాజములో నుండి వెలివేయుటను, బహిష్కరించుటను సూచిస్తుంది.

యోహాను శ్రోతలలో అన్యులు మరియు పాలస్తీనా వెలుపలవారు భాగమైయున్నారు అని మనము ఊహించుట మాత్రమేకాదుగాని, అతని శ్రోతలు ఒక కీలకమైన సవాలును ఎదుర్కొనుచున్నారని కూడా స్పష్టముగా కనిపిస్తుంది. ఈ సవాలుకు ఒక ఆధారము యోహాను "యూదులు" అను పదమును యేసును మరియు అతని అనుచరులను వ్యతిరేకించినవారిని సూచించుట కొరకు ఉపయోగించిన వాస్తవములో

కనిపిస్తుంది. ఈ అంశము ఎంత స్పష్టముగా కనిపిస్తుంది అంటే, కొందరు వ్యాఖ్యాతలు ఈ సువార్తను సెమెటిక్ ప్రజలకు విరోధమైన సువార్త అని వాదించారు. అవును, యేసు, యోహాను మరియు మిగిలిన యేసు అపొస్తలులు యూదులే, కాబట్టి ఇది కేవలం జాతిని మాత్రమే సూచించదు. బదులుగా, యేసును నమ్మకుండా సంఘమును హింసించిన యూదులను గూర్చి యోహాను మాట్లాడుతున్నాడు.

విశ్వసించని యూదులు యేసు మరియు ఆయన అనుచరుల యొక్క విరోధులు అని తరచుగా సూచించుట, యోహాను శ్రోతలు కూడా తమ విశ్వాసము వలన హింసింపబడుతున్నారు అను స్పష్టతనిస్తుంది. విశ్వసించని యూదులు యేసును మరియు క్రైస్తవ్యమును స్వీకరించిన ప్రజలను తిరస్కరించుటకు అనేక కారణములను యోహాను సువార్త ఇస్తుంది. మన ఉద్దేశ్యముల కొరకు, వాటిలో రెంటిని ప్రస్తావిద్దాము.

ఒక వైపున, యేసు తనను తాను దేవుని కుమారుడు అని పిలచుకున్నాడు కాబట్టి విశ్వసించని యూదులు ఆయన దైవదూషణ చేయుచున్నాడని నిందించారు. యోహాను 10:36లో తన యూదా ప్రత్యర్థులను యేసు గద్దించిన విధానమును వినండి:

> నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు ... నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా? (యోహాను 10:36)

ఈ వచనము సూచించుచున్నట్లు, యేసు తనను తాను దేవుని కుమారునిగా పిలచుకొనుట యూదులు ఆయనను తిరస్కరించుటకు ప్రధాన కారణములలో ఒకటైయున్నది.

మరొక వైపున, యేసు అన్యులకు మరియు యూదులకు రక్షణ నిరీక్షణను తెచ్చాడు కాబట్టి యేసు యొక్క యూదా ప్రత్యర్థులు ఆయనను ద్వేషించారు. యేసు కేవలం యూదులకు మాత్రమే రక్షకుడు కాదుగాని, లోకములోని ప్రతి సమూహమునకు రక్షకుడైయున్నాడని యోహాను తన శ్రోతలకు స్పష్టము చేశాడు. ఉదాహరణకు, యోహాను 4:42లో, తాను బావి దగ్గర కలసిన యేసును గూర్చి సమరయ స్త్రీ సాక్ష్యమిచ్చిన తరువాత సమరయులు ఇచ్చిన స్పందనను మనము చదువుతాము:

> యీయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నా[ము] (యోహాను 4:42).

యోహాను దృష్టికోణములో నుండి, యేసు కేవలం యూదులకు మాత్రమే రక్షకుడు కాదుగాని, "లోకరక్షకుడైయున్నాడు."

యోహాను యొక్క వాస్తవిక శ్రోతలకు ఈ రెండు అంశముల యొక్క ప్రాముఖ్యత యోహాను 3:16 వంటి వచనములను వివరించుటలో సహాయపడుతుంది, అక్కడ యేసు దేవుని "ఏకైక కుమారుడు" అని మరియు "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" కాబట్టి తండ్రి ఆయనను పంపాడని యోహాను ఉద్ఘాటించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **బైబిలులోని ప్రతి పుస్తకము వాస్తవిక శ్రోతల కొరకు వ్రాయబడింది, మరియు మనము ఇరవై-ఒకటవ శతాబ్దములో నివసించుచున్నాము మరియు మనము వాస్తవిక శ్రోతలము కాదు. క్రొత్త నిబంధనలో ఉన్న వ్యక్తిగత గ్రంథములలో చాలా వరకు పత్రికలు లేక లేఖలు అయ్యున్నవని గ్రహించుట సహాయకరముగాను, ఆసక్తి కరముగాను ఉంటుంది అని నా ఆలోచన, కాబట్టి మనము ఆ పత్రికలను చదువునప్పుడు — ఇది బైబిలు అంతటికి వర్తిస్తుందిగాని, ఖచ్చితముగా పత్రికలకు మాత్రం వర్తిస్తుంది — ఇతరులకు వ్రాయబడిన ఉత్తరములను చదువుతున్నాము. అయితే మనము సంఘములో భాగమైయున్నాము కాబట్టి అవి మనకు కూడా చెందినవే, కాని అవి మొదటిగా వాస్తవిక శ్రోతలకు వ్రాయబడినవి, మరియు క్రొత్త నిబంధన విషయములో, వాస్తవిక మొదటి శతాబ్దపు క్రైస్తవ శ్రోతలకు వ్రాయబడినవి. కాబట్టి వాస్తవిక పరిస్థితిని మరియు వాస్తవిక శ్రోతల యొక్క సమస్యలను మరియు ఆ శ్రోతలకు వ్రాసిన వాస్తవిక బైబిలు రచయితను అర్థము చేసుకొనుటకు మనము కష్టపడినట్లయితే, మనము ఆ పుస్తకమును గూర్చి మరి ఎక్కువ అవగాహనను కలిగియుండవచ్చు. మరియు దానిని నేటి మన పరిస్థితికి అనువర్తించుటకు ప్రయత్నించుటకు ముందు ఆ వాస్తవిక అర్థమును కనుగొనుటకు మనము ప్రయత్నించాలి.**
>
> — డా. రాబర్ట్ కే. మెక్ ఇవాన్

ఇప్పటి వరకు రచయిత, పత్రము, మరియు శ్రోతలు లేఖన అర్థము కొరకు మార్గదర్శకములుగా ఉపయోగపడు విధానములను మనము పరిగణించాము కాబట్టి, ఇప్పుడు వారి యొక్క పరస్పరాధారితమును చూద్దాము.

## పరస్పరాధారితము

మనము బైబిలును బాధ్యతాయుతముగా వ్యాఖ్యానించుటకుగాను, మనము ప్రస్తావించిన ప్రతి మార్గదర్శకము ఇతరుల మీద ఆధారపడుతుంది అని గ్రహించుట చాలా ప్రాముఖ్యమైయున్నది. రచయితను గూర్చి మనము కలిగియుండు జ్ఞానము అతని పత్రమును మరియు వాస్తవిక శ్రోతలను అర్థము చేసుకొనుటలో సహాయపడుతుంది. శ్రోతలను గూర్చి మనము తెలుసుకొను విషయములు రచయిత యొక్క ఉద్దేశ్యములను మరియు పత్రములోని సూక్ష్మములను అర్థము చేసుకొనుటలో సహాయపడతాయి. పత్రములోని పదములు మరియు వ్యాకరణము రచయిత మరియు శ్రోతలను గూర్చి మనకు సమాచారమును అందిస్తాయి. కాబట్టి, వ్యాఖ్యాతలుగా, ఈ మూలములన్నిటి నుండి మనము వీలైనంత

మార్గదర్శకమును పొందుకోవాలి, తద్వారా మన లేఖన అధ్యయనములు ఒకటి లేక రెండు విషయముల మీద సమతుల్యతలేని ఉద్ఘాటనలుగా మిగిలిపోవు.

రచయిత, పత్రము, మరియు శ్రోతలు అర్థమునకు పరస్పరాధారిత మార్గదర్శకములుగా ఉన్నారు. వారి పరస్పరాధారితమును గ్రహించుటలో మనము విఫలమైనట్లయితే, మనము చాలా సులభముగా పొరపాటు చేస్తాము.

మనము రచయితను అతిగా ఉద్ఘాటిస్తే, మనము ఉద్దేశపూర్వక తప్పిదములో పడిపోతాము. ఉద్దేశపూర్వక తప్పిదము రచయితను గూర్చి మరియు అతని ఉద్దేశములను గూర్చి మనము ఎరిగియున్నామని మనమనుకొను విషయముల మీద ఎక్కువగా ఆధారపడుతుంది, మరియు పత్రము మరియు శ్రోతలను గూర్చి మనము నేర్చుకొను విషయముల యొక్క ఉద్ఘాటనను తక్కువ చేస్తుంది.

బైబిలు వ్యాఖ్యానములో ఉద్దేశపూర్వక తప్పిదములను చేయుటకు అనేక మార్గములు ఉన్నాయి. ఉదాహరణకు, అతడు వ్రాసినప్పుడు అతని ఆలోచనను గూర్చి ఊహించుట ద్వారా మనము రచయిత యొక్క ఉద్దేశములను గూర్చి అనవసరమైన ఊహాగానములను చేయవచ్చు. లేక రచయితను గూర్చిన సరియైన సమాచారము మనము వ్యాఖ్యానించుచున్న వాక్యభాగమునకు చాలా అవసరమైయున్నది అని తప్పుగా ఊహించుట ద్వారా దానిని మనము అతిగా ఉద్ఘాటించవచ్చు.

యోహాను 3:16ను చూస్తూ కొన్ని సాధ్యమైన ఉద్దేశపూర్వక తప్పిదములను ఉదాహరిద్దాము. యోహాను ఈ వచనమును వ్రాసినప్పుడు, క్రీస్తు మరణములో దేవుడు చూపిన ప్రేమ వైపుకు తన శ్రోతల యొక్క ధ్యాసను మళ్లించాలని అతడు కోరాడు. అయితే ఈ వాక్యములను వ్రాయుటకు యోహానును ప్రేరేపించిన స్పష్టమైన, మానసిక ప్రభావములను గూర్చి మనము సంపూర్ణ స్పష్టత కలిగియుండలేము. ఇట్టి నిర్ధారణలకు వచ్చుటకు యోహాను యొక్క అంతరంగ ఆలోచనలను గూర్చి లేఖనము మరియు నమ్మకమైన చరిత్ర తగిన ఆధారములను మనకు ఇవ్వవు. ఒకవేళ మనము ఆధారములను పొందుకొనినను, అతని అంతరంగ ఆలోచనలు యోహాను 3:16 యొక్క అర్థమునకు ఔచిత్యమైనవి కాకపోవచ్చు.

> **లేఖన భాగము యొక్క అధికారము మరియు ఉద్దేశ్యమును గూర్చి అతిగా ఆలోచించు వ్యాఖ్యాతలు ఉద్దేశపూర్వక తప్పిదమును చేస్తారు అనే ఒక ఆరోపణ ఉంది, ఉద్దేశపూర్వక తప్పిదము అనగా బైబిలు భాగములో రచయిత నిజముగా ఉద్దేశించాడు అని మనము ఏదో ఒక విధముగా ఊహించు ఒక ఆలోచన అయ్యున్నది... అనగా తమ శ్రోతలు అర్థము చేసుకునే విధముగా సందేశమును ఇచ్చుటకు రచయితలు సమర్థులు కారని మనము చెప్పుటలేదు మరియు వాస్తవానికి వారు సమర్థులు కాబట్టే వారి సందేశము అనేక యుగాలుగా అర్థము చేసుకోబడుతుంది. కాబట్టి, లోకములో మరొక వైపు ఉన్న నా భార్యకు నేను ఈమెయిలు వ్రాయుట కావచ్చు, లేక నేటి దినపత్రికలో ఒకరు ఒక విషయమును వ్రాయుట కావచ్చు, లేక ఒక రచయిత ఆధునిక పుస్తకమును వ్రాయుట కావచ్చు, రచయితలందరు కూడా వారి స్వభావము ద్వారా**

> మరియు విషయములను వ్రాయుట ద్వారా తమ సందేశమును తెలియజేయగలమని అనుకుంటారు, మరియు ఆ రచన ద్వారా వారు తమను గూర్చి కూడా కొన్ని విషయములను పంచుకుంటారు. మరియు, అవును, దీనికి తోడు లేఖనము యొక్క ఉన్నతమైన రచయిత మానవ రచయిత కాదుగాని, దైవిక రచయిత మానవ రచయితతో కలిసి వ్రాస్తున్నాడు అను విషయమును మనము నమ్ముచున్నాము అను వాస్తవము కూడా ఉన్నది, కాబట్టి మొదటి స్థానములో బైబిలు వ్రాయుటలో పరిశుద్ధాత్మ ఆ మానవ రచయితకు సహాయము చేస్తాడు అని మనము నమ్ముతాము. అయితే దేవుని మనస్సుతో రచయిత ఏమి ఉద్దేశించాడు అని అర్థము చేసుకొనుటకు దానిని చదువుట కూడా ఆధునిక రచయితలమైన మనకు సహాయపడుతుంది.
>
> — డా. సైమన్ విబర్ట్

మనము చేయు రెండవ రకమైన తప్పిదము ఏమనగా పత్రమును అతిగా ఉద్ఘాటించుట. ఇట్టి తప్పిదమును చాలాసార్లు రచనా తప్పిదము అని పిలుస్తారు. రచన లేక "గ్రాఫిక్" అను పదము *గ్రాఫే* అను గ్రీకు పదములో నుండి వెలువడుతుంది, మరియు "వ్రాయుట" అని దీని అర్థము. అలాగే, రచనా తప్పిదము పత్రమును అతిగా ఉద్ఘాటించి, రచయిత మరియు శ్రోతలు వంటి నేపథ్య పరిగణలను తిరస్కరిస్తుంది. ఇది ఒక తప్పిదము, లేక పొరపాటు అయ్యున్నది, ఎందుకంటే దానిని ఎవరు వ్రాశారు మరియు ఎవరికి వ్రాశారు అను విషయము ఆధారంగా అదే పత్రము అనేక అర్థములను ఇవ్వవచ్చు. ఒక వాక్యభాగము యొక్క రచయిత లేక వాస్తవిక శ్రోతలను పరిగణించకుండా పదములు, వ్యాకరణము, మరియు నిర్మాణమును మాత్రమే విశ్లేషించుట ద్వారా మనము దాని యొక్క అర్థమును తగిన విధముగా గ్రహించగలము అని ఆలోచించుట ద్వారా మనము ఇట్టి తప్పిదమును చేయవచ్చు.

యోహాను 3:16 నుండి మనము ఇచ్చిన ఉదాహరణలో నుండి, మనము విశేషముగా పత్రము మీద దృష్టిపెట్టి యోహానును మరియు వాస్తవిక శ్రోతలను నిర్లక్ష్యము చేస్తే ఏమి జరిగియుండేదో ఒకసారి ఆలోచించండి. దేవుని కుమారుడు ఎవరో మనకు ఎలా తెలిసేది? అసలు, ఈ వచనము ఆయనను స్పష్టముగా గుర్తించదు కూడా. యోహాను క్రైస్తవుడని మరియు అతడు క్రైస్తవ శ్రోతలకు వ్రాశాడని పాఠకులకు తెలియకపోతే, వారు అన్ని విధముల బాధ్యతారహితమైన ఊహాగానాలు చేస్తారు.

కనానీయుల దేవతలను ఆరాధించు అన్య ఆరాధికుడు "దేవుడు కుమారుడు," కనానీయుల దేవుడైన ఎల్ యొక్క కుమారుడైన బయలు అని అనుకోవచ్చు.

లూకా 3:38లో ఆదాము "దేవుని కుమారుడు" అని పిలువబడినాడు అను వాస్తవము తెలిసిన ఒక వ్యక్తి యోహాను 3:16లో ఉన్న దేవుని కుమారుడు కూడా ఆదామేనని, లేక ఆదాము మరియు యేసు ఒకే వ్యక్తియైయున్నారని కూడా తప్పుగా నిర్ధారించవచ్చు.

ఇతర రచయితలు ఏకైక లేక లోకము, లేక నిత్య జీవము అను పదముల వలన సందిగ్ధతలోనికి దిగజారిపోవచ్చు. రచయిత మరియు శ్రోతలను నిర్లక్ష్యం చేసినప్పుడు మనము అనేక తప్పిదములను చేయుటకు అవకాశం ఉంటుంది.

మనము చేయు మూడవ వ్యాఖ్యన తప్పిదం శ్రోతలను అతిగా ఉద్ఘాటించుట అయ్యున్నది. దీనిని చాలాసార్లు ప్రభావిత తప్పిదము అని పిలుస్తారు, ఎందుకంటే ఇది లేఖనము దాని శ్రోతల మీద చూపు ప్రభావము మీద అతిగా దృష్టిపెడుతుంది. ఒక వ్యాఖ్యాత వాస్తవిక శ్రోతల యొక్క దృష్టికోణమును గూర్చి అతిగా ఊహించి, రచయిత మరియు పత్రము మీద తగిన దృష్టిని పెట్టుటలో విఫలమైనప్పుడు ఇట్టి తప్పిదము జరుగుతుంది. వాస్తవిక శ్రోతల మీద మరియు నమ్మదగిన చరిత్రలో నుండి శ్రోతలను గూర్చి మనము నేర్చుకొను విషయముల మీద లేఖనము యొక్క ప్రభావములను పరిగణించుట ఖచ్చితముగా సరియైన పనే. అయితే ప్రభావిత తప్పిదము వాక్యభాగమునకు శ్రోతలు ఇచ్చు వ్యక్తిగత ప్రతిస్పందనల మీద అతిగా దృష్టిపెట్టి, ఆధారపడలేని లేఖన అధ్యయనములను అందిస్తుంది.

ఉదాహరణకు, యోహాను 3:16లో, ప్రభావిత తప్పిదము వాస్తవిక శ్రోతల యొక్క పరిస్థితులను గూర్చి మరియు నిత్య జీవమును గూర్చి యోహాను చేసిన బోధకు స్పందనను గూర్చి అతిగా ఊహించవచ్చు. యోహాను జీవమును గూర్చి మాట్లాడినప్పుడు, అతడు ఆత్మీయ పునరుజ్జీవనమును మరియు మనము నిత్యము అనుభవించు ఆశీర్వాదమును గూర్చి గాక తన వాస్తవిక శ్రోతలు అనుభవించుచున్న హింస నుండి భూలోక ఉపశమనమును ఉద్దేశించాడు అని అది సూచించవచ్చు. ఈ వ్యాఖ్యానము దాని శ్రోతల మీద వాక్యభాగము యొక్క ప్రభావమును అతిగా ఉద్ఘాటించి, యోహాను యొక్క విశాలమైన బోధనను మరియు స్వయంగా పత్రములోని వివరములను నిర్లక్ష్యము చేస్తుంది.

> లేఖన భాగము వ్రాయబడిన వాస్తవిక శ్రోతల యొక్క ప్రాముఖ్యతను ఈ విధంగా అతిగా ఉద్ఘాటించవచ్చు: మొదటిగా, దానిని విశేషమైనదిగా చేస్తూ, వారిని గూర్చి మనకు తెలిసిన దానికంటే ఎక్కువ తెలిసినట్లుగా ఆలోచించుట. అయితే వాస్తవము ఏమిటంటే అనేక క్రొత్త నిబంధన పుస్తకముల విషయములో — మరియు పాత నిబంధన పుస్తకముల విషయములో కూడా, కాని నేను క్రొత్త నిబంధనను గూర్చి మాట్లాడుతున్నాను — అనేక క్రొత్త నిబంధన పుస్తకముల విషయములో, అవి వ్రాయబడిన శ్రోతలను గూర్చి మనకు పెద్దగా తెలియదు. కాబట్టి, శ్రోతలను గూర్చి మనము నిర్ధారించుటకు ప్రయత్నించినప్పుడు, మనము తప్పుగా వ్యాఖ్యానించుటకు అవకాశం ఉంది, ఎందుకంటే మనము సరికాని శ్రోతలను గూర్చి ఆలోచన చేస్తుంటాము. ఉదాహరణకు, హెబ్రీయులకు వ్రాసిన పత్రిక... ఈ పుస్తకములో నేను విశేషతను పొందాను, మరియు చాలామంది దీని శ్రోతలను గూర్చి చాలా విధాలుగా ఆలోచిస్తారు... మరియు వాస్తవానికి, ఇది వారి వ్యాఖ్యానమును తప్పుదారిపట్టిస్తుంది, ఎందుకంటే మనకు అసలు శ్రోతలు ఎవరో తెలియదు. కాబట్టి ఈ గ్రంథములు మొదటి శతాబ్దములో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వ్రాయబడినవని గ్రహించుట చాలా అవసరము. ఆ శతాబ్దము యొక్క సంస్కృతిని మరియు భాషను అర్థము చేసుకొనుట మరియు అవి వ్రాయబడిన విధానమును అర్థము చేసుకొనుట చాలా అవసరము. అయితే మనకు తెలిసిన దానికి మించి వాస్తవిక శ్రోతలను గూర్చిన అవగాహనను అభివృద్ధి చేయకపోవుట కూడా చాలా ప్రాముఖ్యమైయున్నది. ఉదాహరణకు, సువార్తల విషయములో, అవి వ్రాయబడినవని, సంఘమును పోషించుటకు క్రైస్తవులకు వ్రాయబడినవని మనకు తెలుసు, కాని అంత కంటే ఎక్కువ మనకు ఏమి తెలియదు. మరియు మనకు తెలుసు అని ఆలోచన చేయకుండా ఉండుట చాలా ప్రాముఖ్యమైయున్నది. మనకు తెలిసినట్లు మనము ప్రవర్తిస్తే, మనము లేఖనమును తప్పుగా వ్యాఖ్యానిస్తాము.

— డా. గ్యారీ కాక్రెల్

విచారకరముగా, ఉద్దేశపూర్వక తప్పిదము, రచనా తప్పిదము మరియు ప్రభావిత తప్పిదము వంటి పొరపాట్లను చేయుట చాలా సులభమే — ముఖ్యముగా కొన్ని మార్గదర్శకములను గూర్చి మనకు తగిన సమాచారము లేనప్పుడు. మరియు సత్యము ఏమిటంటే, ఒక వాక్యభాగము యొక్క రచయిత లేక శ్రోతలను గూర్చి మనము ఎల్లప్పుడూ ఎక్కువ విషయములను తెలుసుకొనలేము. అనేక బైబిలు గ్రంథములు అనామధేయముగా ఉన్నాయి, మరియు అనేక గ్రంథములు వాటి శ్రోతలను ఖచ్చితముగా గుర్తించవు. మరియు కొన్నిసార్లు పత్రములను గూర్చిన ప్రాముఖ్యమైన సమాచారము కూడా మనకు అందుబాటులో ఉండదు. దానిలోని లక్షణములన్నిటిని, అనగా లేఖనము యొక్క వాస్తవిక భాషలలో విషయములు ఆరంభమైన విధానముల యొక్క అంతర్భావములను అర్థము చేసుకొనుటలో మనకు సహాయపడు వనరులు ఎల్లప్పుడూ మనకు అందుబాటులో ఉండవు. మన సమాచారము పరిమితముగా ఉన్నప్పుడు, మన వ్యాఖ్యానములను సాధారణముగా చేయుట వివేకమైన పని. అయినను, రచయిత, పత్రము మరియు శ్రోతల నుండి మనము పొందుకొను మార్గదర్శకముల యొక్క పరస్పరాధారితమును మనము సరిగా పరిగణించినప్పుడు, ఈ మార్గదర్శకములలో నుండి మనము నేర్చుకొను ప్రతిది మన వ్యాఖ్యానములను అభివృద్ధి చేయగల శక్తిని కలిగియుంటుంది.

అర్థమును కనుగొనుటను గూర్చి ఇప్పటి వరకు మనము చేసిన సంభాషణలో, మనము అర్థమునకు మూడు ప్రాముఖ్యమైన మార్గదర్శకములను చూశాము. కాబట్టి, బైబిలు భాగముల అర్థములో నుండి విభిన్నమైన సారాంశములను వెలికితీయుట యొక్క విలువను చూచుటకు ఇప్పుడు మనము సిద్ధముగా ఉన్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# సారాంశములు

మీరు సంఘమునకు చాలా కాలము నుండి వెళ్లువారైతే, ఒకే వాక్యభాగములో నుండి ఒకరి కంటే ఎక్కువ సేవకులు ప్రసంగించుటను మీరు వినియుంటారు. మరియు చాలాసార్లు ప్రసంగములు చాలా భిన్నముగా ఉంటాయి. వాస్తవానికి, ఒక వాక్యభాగము యొక్క అర్థమునకు భంగము కలిగించకుండా ఒకే వాక్యభాగములో నుండి పలు విభిన్నమైన ప్రసంగములను చేయుట సాధ్యమే. ఇది ఎలా సాధ్యం? సులువైన మాటలలో, లేఖనముల యొక్క ఏ మానవ వ్యాఖ్యానము కూడా సంపూర్ణమైన అర్థమును కలిగినది కాదు. ఎల్లప్పుడూ నేర్చుకోవలసిన కొన్ని విషయములు ఉంటాయి. ఈ కారణం చేత, బైబిలు భాగములను క్రోడీకరించుటకు మనము ఎల్లప్పుడూ నూతన మార్గములను వెదకాలి, తద్వారా మన అవగాహనను మనము మరింత బలపరచుకోవచ్చు.

ఒక వాక్యభాగమునకు పలు సారాంశములను ఇచ్చుట లేఖనము యొక్క అర్థమును కనుగొనుటలో అత్యంత ఉపయోగకరమైన మార్గములలో ఒకటైయున్నది. ఈ పాఠము యొక్క నేపథ్యములో, సారాంశము అను పదమును ఈ అర్థము ఇచ్చు విధముగా మనము ఉపయోగిద్దాము:

> ఒక వాక్యభాగము యొక్క వర్ణన

సాధారణంగా సారాంశము లేఖన భాగములో ఉన్న ఒక భావనను ఉద్ఘాటిస్తుంది. ప్రతి వాక్యభాగమునకు సంక్లిష్టమైన అర్థము ఉన్నది కాబట్టి, సారాంశములు మన అధ్యయనమును కుదించుటలో మనకు సహాయపడి, వాక్యభాగము యొక్క అర్థమునిచ్చు భాగము మీద మాత్రమే దృష్టి పెట్టుటకు మనకు అనుమతినిస్తాయి.

ఒక సంక్లిష్టమైన, నాటకీయమైన నాటికను చూసిన విద్యార్థుల గుంపును గూర్చి ఆలోచన చేస్తూ సారాంశమును మనము ఉదాహరించవచ్చు. నాటిక ప్రస్తుతి అయ్యిన తరువాత, నాటిక యొక్క అర్థమును సారంశ రూపములో చెప్పమని విద్యార్థులను అడుగుట జరిగింది. కథ అంతటిలో పాత్రలు పురోగమన చెందిన విధానమును వర్ణించుట ద్వారా ఒక విద్యార్థి నాటికను సారంశ రూపములో చెప్పాడు. మరొక వ్యక్తి కాలక్రమములో సన్నివేశములను క్రోడీకరించాడు. ఇంకొక వ్యక్తి నాటిక వ్రాసినవాడు ఆ నాడు ఉనికిలో ఉన్న సాంస్కృతిక విలువలను విమర్శించిన విధానమును వర్ణించాడు. చివరిగా, అద్భుతమైన నటన మరియు వ్యక్తమైన భాష వ్యక్తిగతముగా తనను ఎలా ప్రభావితము చేసిందో ఒక విద్యార్థి వివరించాడు. ఈ స్పందనలన్నీ ఆ నాటిక యొక్క అర్థమునకు సరియైన సారాంశములైయున్నవి. అయితే, ఈ సారాంశములలో ఏది కూడా నాటికలోని సంపూర్ణ అర్థమును అందించలేదు. నాటిక యొక్క సంపూర్ణ అర్థము కొరకు మనము వెదకుచున్నట్లయితే, మనము ఈ సారాంశములన్నిటిని మరియు ఇంకొన్ని విషయములను ఒక చోట చేర్చవలసియుంటుంది. అయితే పలు సారాంశములను సిద్ధపరచుట చాలా ఉపయోగకరముగా ఉండుటకు ఇది ఒక కారణమైయున్నది — అర్థములోని వ్యక్తిగత విషయముల మీద దృష్టిపెట్టుటలో ఇది మనకు

సహాయపడుతుంది, మరియు నాటిక యొక్క సంపూర్ణ అర్థమును నేర్చుకొనుటలో ఇది మనకు మరి ఎక్కువగా సహాయపడుతుంది.

లేఖనము విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది. బైబిలులోని ఒక భాగము యొక్క అర్థమును సారంశ రూపములో తెలుపుటకు అనేక అర్హమైన మార్గములు ఉన్నాయి, మరియు ఈ సారాంశములు వాక్యభాగముల యొక్క అర్థములోని భాగములను ఉన్నతమైన రీతిలో అర్థము చేసుకొనుటలో మనకు సహాయము చేయవచ్చు. మరియు వీటిని కలిపి తీసుకుంటే, పలు అర్హమైన సారాంశములు మనలను లేఖన భాగము యొక్క సంపూర్ణమైన అర్థములోనికి నడిపించగలవు.

లేఖన అర్థమునకు పలు సారాంశములను చేయుట యొక్క లాభమును ఉదాహరించుటకు మనము మూడు ప్రధానమైన కారకములను చూద్దాము. మొదటిగా, వాక్యభాగము యొక్క సంక్లిష్టతను మనము చూద్దాము. రెండవదిగా, వ్యాఖ్యాత యొక్క విశేషతను మనము ప్రస్తావిద్దాము. మరియు మూడవదిగా, వాక్యభాగము క్రోడీకరించబడిన శ్రోతల యొక్క అవసరతల మీద మనము దృష్టిపెడదాము. వాక్యభాగము యొక్క సంక్లిష్టతను విశదీకరిస్తూ ఆరంభిద్దాము.

## వాక్యభాగము యొక్క సంక్లిష్టత

మునుపటి పాఠములో మనము నేర్చుకున్నట్లు, లేఖన భాగముల యొక్క సంక్లిష్టత వాటి వాస్తవిక అర్థము, లేక అక్షరార్థ భావన, తొలవబడిన రత్నము వలె పలు కోణములు కలిగియుండుట అయ్యున్నది. వాటిలో చారిత్రిక వాస్తవములు, సిద్ధాంతములు, నైతిక బాధ్యతలు, రక్షణ మరియు యుగాంతశాస్త్రము వంటి విషయములకు ప్రాతినిధ్యము వహించు పలు కోణములు ఉన్నాయి. లేఖనములోని ప్రతి వాక్యభాగము మన ఆలోచనలు, మాటలు మరియు క్రియలకు నైతిక అంతర్భావములను తెలియజేస్తుంది. ప్రతి వాక్య భాగము మనకు చరిత్ర మరియు రక్షణను గూర్చి ఎంతో కొంత బోధిస్తుంది, మరియు భవిష్యత్తును గూర్చి నిరీక్షణలు మరియు ఆకాంక్షలను కలిగించుటలో మనకు సహాయపడుతుంది. మరియు ఒక వాక్యభాగము మనకు తెలుపు వీటిలో ప్రతి విషయమును సారాంశము కొరకు ఆధారముగా మనము ఉపయోగించవచ్చు.

వాస్తవానికి, లేఖనము యొక్క అర్థము పలు కోణములను కలిగినదిగా ఉన్నది కాబట్టి, మనము దానిని అనేక విధాలుగా క్రోడీకరించవచ్చు మరియు అదే సమయములో దాని అక్షరార్థ భావనను హత్తుకొని కూడా ఉండవచ్చు. మన సారాంశములు ఎన్నడు పరిపూర్ణమైనవిగా ఉండలేవు, మరియు నిజమైన మరియు విభిన్నమైన అనేక ఇతర సారాంశములను మనము ఎల్లప్పుడూ చేయవచ్చని లేఖనము యొక్క సంక్లిష్టత మనకు సూచిస్తుంది.

లేఖనములోని ఒక భాగము మరొక భాగమును సారాంశముగా చెప్పు కొన్ని స్థలములను చూస్తూ ఈ ఆలోచనను విశదీకరిద్దాము. కీర్తనలు 110:1లోని ఈ మాటలను పరిగణించండి:

> **ప్రభువు నా ప్రభువుతో సెలవిచ్చిన వాక్కు: "నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుము" (కీర్తనలు 110:1).**

క్రొత్త నిబంధన చాలా తరచుగా కీర్తనలు 110:1ని ఉపయోగిస్తుంది. అయితే ప్రతిసారి అది వాస్తవిక అర్థములోని భిన్నమైన కోణము మీద దృష్టిపెడుతుంది. అయితే ఏ ఒక్క చోట కూడా కీర్తన యొక్క వాస్తవిక అర్థమును గూర్చి ఇతర వచనములు చెప్పు ప్రతి విషయము కనిపించదు.

ఉదాహరణకు, యేసు లూకా 20:41-44లో మెస్సీయ కేవలం దావీదు కుమారుడు మాత్రమే కాదు అని చూపుటకు ఈ వచనమును ఉపయోగించాడు.

అపొ. 2:32-36లో, యేసు పరలోక సింహాసనమునకు ఆరోహణమైన దావీదు వారసుడు కాబట్టి ఆయన ప్రభువును, క్రీస్తును అయ్యున్నాడు అని కనుపరచుటకు పేతురు దీనిని ఉపయోగించాడు.

కీర్తనలు 110:1లోని మాటలు దావీదు యొక్క ప్రభువునకు తెలుపబడినవని కూడా క్రొత్త నిబంధన గుర్తిస్తుంది; కాబట్టి, భూమి మీద క్రీస్తు యొక్క పరిపాలనను సూచించుటకు అనేక క్రొత్త నిబంధన వాక్యభాగములు కీర్తనలు 110ని ఉపయోగిస్తాయి. ఎఫెసీ. 1:20-22, 1 కొరింథీ. 15:25 మరియు హెబ్రీ 10:13 క్రీస్తు తిరిగివచ్చు వరకు ఆయన చేస్తున్న ప్రస్తుత పరిపాలనను సూచిస్తూ కీర్తన యొక్క వాస్తవిక అర్థములోని ఈ కోణమును క్రోడీకరిస్తాయి. యేసు అధికారము దేవదూతల పరిచర్య కంటే కూడా ఉన్నతమైనది అని కనుపరచుటకు హెబ్రీ 1:13 ఈ వచనమును ఉపయోగిస్తుంది.

కీర్తనలు 110:1 క్రొత్త నిబంధనలో ఉపయోగించబడిన ప్రతి చోట అది కీర్తన యొక్క వాస్తవిక అర్థమునకు నమ్మకముగానే ఉపయోగించబడినది. అయితే ప్రతిది ఆ వాస్తవిక అర్థము యొక్క అసంపూర్ణమైన సారంశమైయున్నది, మరియు భిన్నమైన ఉద్ఘాటన కలిగియున్నది. వచనము యొక్క సంక్లిష్టమైన, పలు కోణములుగల వాస్తవిక అర్థము మూలముగా ఇది సాధ్యమవుతుంది.

> యూదుల వ్యాఖ్యాన పరంపరలలో మునుపటి వాక్యములను ఉపయోగించు ఒక సాధారణ ధోరణిని అనుసరించి క్రొత్త నిబంధన రచయితలు పాత నిబంధనను ఉపయోగించారు. మరియు కొందరు వీటిని మిడ్రాషిక్ టెక్నికులు అని పిలుస్తారు. కొంత అయోమయమును కలిగించు ఒక వాక్యభాగము మత్తయి సువార్తలో ఉన్నది, మరియు మత్తయి నెరవేర్పు నియమమును ఉపయోగించాడు — "నెరవేర్చబడునట్లు..." మరియు మత్తయి 2లో, క్రీస్తు మరియు ఆయన కుటుంబము ఐగుప్తునకు పారిపోయి, ఐగుప్తు నుండి తిరిగివచ్చిన విధానమును వివరించుటకు, మత్తయి హోషేయా గ్రంథమును ఉపయోగిస్తూ అంటాడు, "ఐగుప్తులోనుండి నా కుమారుని పిలిచితిని." మరియు చాలాసార్లు, బైబిలు వ్యాఖ్యాతలు ఆ వాక్యభాగమును ఉపయోగించి ఇలా చెప్పారు, సరే, అనేక వందల సంవత్సరముల క్రితం హోషేయా వ్రాసిన మాటల వాస్తవిక అర్థమునకు దానికి మధ్య అసలు ఏ సంబంధము ఉన్నది. మత్తయి సువార్తలోని మొదటి నాలుగు అధ్యాయములను మనము పరిశీలించినప్పుడు ఏమి చూస్తామంటే, యేసు ఇశ్రాయేలును మూర్తీకరించిన విధానమును మత్తయి చూపుచున్నాడు. ఆయన ఆదర్శవంతమైన ఇశ్రాయేలీయుడు; ఆయన ఆదర్శవంతమైన దేవుని కుమారుడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిర్గమకాండములో మనము చదువునట్లు ఇశ్రాయేలు "కుమారునిగా" ఉండుటకు పిలువబడినట్లే, యేసు అరణ్యములోనికి వెళ్తాడు, శోధింపబడతాడు, మరియు ఆయన ఆ శోధనను జయించి కుమారత్వ పరీక్షలో జయమును సాధిస్తాడు. అయితే దీనికి ముందు 2వ అధ్యాయములో, ఆయన మరియు ఆయన కుటుంబము ఐగుప్తునకు పారిపోయి, ఐగుప్తు నుండి బయటకు వచ్చినప్పుడు, ఆయన తిరిగివస్తూ ఇశ్రాయేలు అంతటికీ ప్రాతినిధ్యం వహించాడు. బైబిలు రచయితలు దీనినే ప్రతీకవాదము అని పిలుస్తారు: ఆయన ఒక క్రమమును నెరవేర్చుచున్నాడు, ఇశ్రాయేలు ఐగుప్తు నుండి బయటకు వచ్చిన విధముగానే ఆయన ఐగుప్తు నుండి బయటకు వచ్చాడు, మరియు దీని ద్వారా ఆయన ఇశ్రాయేలుకు ప్రాతినిధ్యం వహించుచున్నాడని మనము అర్థము చేసుకోవాలి. మరియు విశేషముగా మత్తయి సువార్తలోని మొదటి నాలుగు అధ్యాయములలో క్రీస్తును వ్యక్తపరచు విధానమును, అనగా ఆయన దేవుని కుమారుడు, దావీదు కుమారుడు, నిజమైన ఇశ్రాయేలీయుడు అని కనుపరచబడిన విధానమును చూసినప్పుడు దానిలో నుండి ఆ క్రమము, ఆ ప్రతీకవాదము పుడుతుంది.

— డా. గ్రెగ్ పెర్రీ

క్రొత్త నిబంధన రచయితలు పాత నిబంధనను ఉపయోగించు విధానమును చూసినప్పుడు ప్రజలు చాలాసార్లు ఇబ్బందికి గురవుతారు, ఎందుకంటే సెమినరీలో మేము దానిని చాలా చాలా జాగ్రత్తగా పాత నిబంధన రచయితలు ఉపయోగించిన విధముగా ఉపయోగించాలి అని బోధిస్తాము. మొట్టమొదటిగా, క్రొత్త నిబంధన రచయితలు పాత నిబంధనను మూడు విభిన్నమైన రీతులలో ఉపయోగించారు అని మనము అర్థము చేసుకోవాలి: కొన్నిసార్లు వారు వాటిని సూటిగా ఉపయోగిస్తారు, మరియు ఆలా చేసినప్పుడు, మనము వ్యాఖ్యానించు విధముగానే వ్యాఖ్యానిస్తారు. ఇతర సమయములలో, వారు దానిని ఆపాదనగా ఉపయోగిస్తారు మరియు పాత నిబంధన చెప్పు ఒక విషయముకు ఆపాదిస్తారు. వారు వాస్తవానికి దానిని వ్యాఖ్యానించుట లేదు; వారు కేవలం ఒక ఆలోచనను ఉపయోగిస్తున్నారు. మరియు మూడవదిగా వారు వాటిని ఉదాహరించుట కొరకు ఉపయోగిస్తారు. వారు చెప్పుచున్న ఒక విషయమును ఉదాహరించుటకు, వారు పాత నిబంధనలోని ఒక విషయమును ఉదాహరణగా ఉపయోగిస్తారు, మరియు వారు దాని నేపథ్యము వంటి వాటిని గూర్చి పెద్దగా పట్టించుకోరు, మరియు దానిని కేవలం ఒక ఉదాహరణగా మాత్రమే ఉపయోగించుచున్నారు. క్రొత్త నిబంధనలో పాత నిబంధన యొక్క ప్రతి ఉపయోగము

> **ఒక సూటైన వ్యాఖ్యాన ఉద్ధారణముగా ఉన్నదని మనము అనుకుంటే, మనము సమస్యను ఎదుర్కుంటాము, ఎందుకంటే అనేక పాత నిబంధన ఉపయోగములు ఆపాదనలుగా లేక ఉదాహరణలుగా ఉన్నాయి. దీనిని మనము అర్థము చేసుకోగలిగితే, అట్టి వ్యత్యాసములను మనము చేయగలిగితే, చాలాసార్లు, సమస్యలు తొలగిపోతాయని నా ఆలోచన.**
>
> — డా. జాన్ ఒస్వల్ట్

వాస్తవానికి, లేఖనములోని ప్రతి వాక్యభాగమునకు ఇది వర్తిస్తుంది. ప్రతి వాక్యభాగము అనేక అర్థవ్మైన సారాంశములలోనికి నడిపిస్తుంది. మరియు మనకు అత్యంత విలువైన సారాంశములు ఒక స్థలము నుండి మరొక స్థలమునకు, ఒక సమయము నుండి మరొక సమయమునకు, ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి విభిన్నముగా ఉంటాయి. ప్రతి లేఖన సారాంశము ఒకే విధమైన విలువను లేక అర్హతను కలిగియుండదు. అయితే బైబిలు భాగముల యొక్క వాస్తవిక అర్థముల అనేక సారాంశములు ప్రతి యుగములోని సంఘమునకు నమ్మకముగాను ఉపయోగకరముగాను ఉంటాయి.

వాక్యభాగము యొక్క సంక్లిష్టత మనలను అనేక సారాంశములలోనికి నడిపించు విధానమును మనము చూశాము కాబట్టి, ఇప్పుడు వ్యాఖ్యాత యొక్క విశేషత మీద దృష్టిపెడదాము.

## వ్యాఖ్యాత యొక్క విశేషత

ఇంతకు ముందు పాఠములో, లేఖనము యొక్క అర్థము కొరకు అధికారిక-సంభాషణ పద్ధతిని ఉపయోగించాలని మేము ప్రతిపాదించాము. మనము ఉపయోగించు పద్ధతులు బైబిలు ప్రమాణములకు అనుగుణంగా ఉన్నంత వరకు లేఖన భాగములో మనము ఖచ్చితమైన సత్యమును కనుగొనవచ్చని అధికారిక-సంభాషణ పద్ధతి గుర్తిస్తున్న విషయమును మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. అధికారిక-సంభాషణ పద్ధతిలోని ఒక విలువైన కోణము ఏమనగా, వ్యాఖ్యాతలు అందరు విభిన్నమైన ఆందోళనలు, ఊహలు, నేపథ్యములు మరియు ప్రశ్నలతో బైబిలు రచనలను ఆశ్రయిస్తారు అను సత్యమును అది ఉద్ఘాటిస్తుంది. దేవుడు మనలో ప్రతి ఒక్కరికి విభిన్నమైన వరములను అనుగ్రహించాడు కాబట్టి మనమంతా విభిన్నమైన రీతులలో లేఖనమును చదువుతాము. మనందరికీ బలములు మరియు బలహీనతలు ఉన్నాయి, మరియు మనము మన విశిష్టమైన జ్ఞానము మరియు అనుభవము మీద ఆధారపడి విభిన్నమైన రీతులలో సమాచారమును విశ్లేషిస్తాము. మనమంతా ఇతరుల బలముల నుండి లబ్దిపొందు విధముగా దేవుడు తన సంఘమును రూపొందించాడు.

ప్రజల వరములు మరియు నేపథ్యములు బైబిలు భాగములను విభిన్నమైన రీతులలో క్రోడీకరించునట్లు వారిని నడిపిస్తాయి. ఉదాహరణకు, ఆదికాండము 1వ అధ్యాయము యొక్క అర్థమును ఒక

చరిత్రకారుడు ఒక కళాకారుని కంటే భిన్నముగా క్రోడీకరిస్తాడు. ఒక చరిత్రకారుడు దేవుడు చీకటిని మరియు వెలుగును, నీటిని మరియు ఆరిన నేలను, మొక్కలను మరియు జంతువులను సృజించిన క్రమమును వర్ణించవచ్చు. అయితే ఒక కళాకారుడు రాత్రి ఆకాశములోని నక్షత్రములు, మరియు లోకమంతా ఉన్న చేపలు మరియు పక్షుల యొక్క అందమును మరియు మంచితనమును గూర్చి మాట్లాడవచ్చు. వ్యాఖ్యాతల యొక్క వ్యక్తిగత బలములు వాక్యభాగము యొక్క వాస్తవిక అర్థములోని ప్రాముఖ్యమైన మరియు విభిన్నమైన విషయములను వెలికితీయుటలో సహాయపడతాయి.

అదే సమయములో, రెండు రకముల సారాంశములు వ్యాఖ్యాతల యొక్క బలహీనతల ద్వారా ఆటంకపరచబడవచ్చు; ప్రతి ఒకటి మరొకదానిలో ఉన్న ప్రాముఖ్యమైన సత్యములను విస్మరించగలదు. ఉదాహరణకు, మనము దేవుని స్వభావమును అర్థము చేసుకోవాలని కోరుచున్నాము అనుకుందాము, మరియు మనం ఆదికాండము 1వ అధ్యాయమును చూస్తూ ఆరంభించుటకు నిర్ణయించుకున్నాము. మనము ఒక చరిత్రకారుని సారాంశమును చదివితే, దేవుడు ఒక క్రమము కలిగిన ప్రణాళికకర్త అని మనము చూస్తాము, కాని ఆది. 1:31లో సృష్టి "మంచిదిగా ఉన్నది" అని ప్రకటించినప్పుడు సృష్టినందు దేవుడు పొందిన ఆనందమును మనము చూడలేకపోవచ్చు. అయితే, మనము ఒక కళాకారుని యొక్క సారాంశము మీద దృష్టిపెట్టినప్పుడు, దేవుడు అద్భుతమైన సృజనాత్మకత కలిగినవాడని మనము చూడవచ్చుగాని, ఆయన ఉద్దేశపూర్వకతను మరియు క్రమమును మనము చూడలేకపోవచ్చు. కాబట్టి ఏ సారాంశమును కూడా మనది కానందున తిరస్కరించకూడదు అని చూచుటలో ఈ బలహీనతలు మనకు సహాయము చేయాలి. అనేక సందర్భాలలో, ఇతరుల సారాంశముల నుండి మనము ఒక వాక్యభాగమును గూర్చి అనేక విషయములను నేర్చుకోవచ్చు.

> క్రీస్తు శరీరములో మనందరికీ బలములు మరియు బలహీనతలు ఉన్నాయి కాబట్టి, మనము లేఖనమును మనంతట మనమే చదవక, లేఖనములలో ఇతరులు చూసిన విషయముల నుండి కూడా నేర్చుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. దీనికి అనేక ఉదాహరణలను గూర్చి మనము ఆలోచన చేయవచ్చు. నేను క్రొత్త నిబంధనలో అనేక అధ్యయనములను చేశాను. నేను పాత నిబంధనను అధ్యయనం చేశాను, నేను పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన యొక్క ఐక్యతను చూస్తాను, మరియు క్రీస్తునందు, ఆయన కార్యమందు మరియు సంఘమందు పాత నిబంధన యొక్క నెరవేర్పును నేను చూస్తాను, కాని పాత నిబంధన వాక్యభాగముల మీద దృష్టినిలిపిన, హెబ్రీ లేఖనము పట్ల నా స్నేహితులు కలిగిన అవగాహన, పురాతన పశ్చిమ ఆసియా నేపథ్యములను గూర్చి వారు కలిగియున్న జ్ఞానము నుండి, వారి యొక్క ఆలోచనల నుండి నేను గొప్ప లాభమును పొందుతాను. క్రొత్త నిబంధనలో పాత నిబంధన వాక్యము ఉపయోగించబడుటను నేను చూసినప్పుడు మరియు దాని యొక్క వాస్తవిక నేపథ్యమును నేను అర్థము చేసుకోవాలనుకున్నప్పుడు, నేను ఈ విధంగా లాభమును

పొందుతాను. విద్యలేక కాదుగాని నేను క్రీస్తు యొక్క స్వరూపములోనికి సంపూర్ణముగా మార్చబడనందువలన నాలో బలహీనతలు ఉన్నాయని నాకు తెలుసు. మరియు క్రీస్తుతో ఎక్కువ కాలము నడిచిన వారి యొక్క జ్ఞానములో నుండి నేను నేర్చుకుంటాను. వారు లేఖనములో విషయములను చూస్తారు. మరియు నేను పూర్తిగా గుర్తించలేని విధముగా అది నా జీవితమునకు మరియు వారి జీవితములకు అనువర్తించబడుట యొక్క అంతర్భావములను వారు చూస్తారు. కాబట్టి నా ఆత్మీయ అపరిపక్వత యొక్క దృష్టికోణములో నుండి మరియు సంపూర్ణ పరిపక్వత లేమి వలన, క్రీస్తుతో ఇంకా ముందుకు నడిచిన సహోదరి సహోదరుల నుండి నేను గొప్ప లాభమును పొందుకోవచ్చు.

— డా. డెన్నిస్ ఈ. జాన్సన్

బైబిలును మరియు బైబిలు వ్యాఖ్యానమును ఇతర విశ్వాసులతో సహవాసము యొక్క నేపథ్యములో అర్థము చేసుకోవాలని దేవుడు ఉద్దేశించాడు. క్రొత్త నిబంధనలో కనీసం అరవై-ఐదు సార్లు మనము పొందుకొనిన హెచ్చరికలలో ఒకటి ఏమనగా “ఒకరినొకరు” — ఒకరినొకరు ప్రోత్సహించుకొనుడి, ఒకరినొకరు కట్టుకొనుడి మరియు ఒకరినొకరు నడిపించుకొనుడి, మొదలగునవి. ఎఫెసీ. 3:18లో, మనము ఇతర విశ్వాసులతో సహవాసములో ఉన్నప్పుడు మాత్రమే క్రీస్తు ప్రేమ యొక్క పొడవు, వైశాల్యము మరియు లోతును ఇతర పరిశుద్ధులతో కలసి గ్రహించగలము అని అపొస్తలుడైన పౌలు చెబుతున్నాడు. కాబట్టి ఒంటరిగా దానిని మనము చేయలేము. ఇతర విశ్వాసులతో సహవాసములో మనము దానిని చేయవలసియున్నది. మరియు సాధారణంగా వారు ఇలా చేస్తారు… ఒక విభిన్నమైన ప్రజలుగల గుంపులో కూర్చొని బైబిలు అధ్యయనమును చేయుటను నేను స్వయంగా అనుభవించాను, మరియు బైబిలును కలిసి చదివినప్పుడు ప్రజలు తమ మెళకువలతో ఒకరిని ఒకరు బలపరచుకొను విధానము చాలా అద్భుతమైనదిగా ఉన్నది.

— డా. పి. జే. బయ్స్

వాక్యభాగము యొక్క సంక్లిష్టత మరియు వ్యాఖ్యాత యొక్క విశేషతలు పలు సారాంశములను సాధ్యతలు చేయు విధానములను చూశాము కాబట్టి, ఇప్పుడు శ్రోతల యొక్క అవసరతలను పరిగణిద్దాము.

## శ్రోతల యొక్క అవసరతలు

లేఖనము యొక్క వాస్తవిక అర్థమును మనము క్రోడీకరించినప్పుడు, పలువురు శ్రోతల యొక్క అవసరతలను నిరీక్షించు విధముగా వాటిని మనము చేస్తాము. కొన్నిసార్లు పెద్దవారికి ప్రసంగించుటకు మనము ఒక వాక్యభాగమును క్రోడీకరిస్తాము. కొన్నిసార్లు మనము పిల్లల బైబిలు అధ్యయనమును సిద్ధపరుస్తాము. కొన్నిసార్లు మనము ఒక సమస్యను ఎదుర్కొనుచున్నాము కాబట్టి, లేక మన వ్యక్తిగత ఎదుగుదల కొరకు మనము బైబిలును చదువుతాము. పలువురు శ్రోతలకు పలు విధములైన అవసరతలు ఉంటాయి. అనగా బైబిలును బాధ్యతాయుతముగాను, ఔచిత్యమైన విధానములలోను అనువర్తించుటకు, మన శ్రోతలకు ఉపయోగకరముగా ఉండు సారాంశములను మనము కనుగొనాలి. ఉదాహరణగా, 16:33లో యేసు పలికిన మాటలను పరిగణించండి:

> **నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాననెను (యోహాను 16:33).**

ఈ వచనమును క్రోడీకరించుటకు అనేక అర్థమైన మార్గములు ఉన్నాయి. సమాధానము మీద, లేక యేసు మనకు సత్యమును బయలుపరుస్తాడు అను సత్యము మీద దృష్టిపెట్టు ఒక సారాంశమును మనము సృష్టించవచ్చు. అయితే శ్రమను ఎదుర్కొనుచున్న శ్రోతల కొరకు దీనిని క్రోడీకరించాలని ఊహించుకుందాము.

మొదటిగా, శ్రమకు కారణమును మనము చూడాలి. కొంత మంది క్రైస్తవులు అవిశ్వాసులైన రాజకీయ అధికారముల నుండి హింసను ఎదుర్కొంటారు. ఇతరులు పేదరికము లేక ప్రకృతి వైపరీత్యాల నుండి శ్రమను అనుభవిస్తారు. ఇంకొందరు అజ్ఞానమునకు లేక పాపపు స్వాభావమునకు ఫలితంగా శ్రమను అనుభవిస్తారు. మరియు శ్రమను అనుభవించుటకు ఇతర కారణాలు కూడా ఉన్నాయి. మన అనుభవాలలో ఈ వ్యత్యాసముల వలన, యోహాను 16:33లో ఉన్న బోధనలను ఏ ఒక్క సారాంశము కూడా ఈ విభిన్నమైన శ్రోతలందరికీ బాధ్యతాయుతముగా అనువర్తించలేదు.

ఉదాహరణకు, హింసను అనుభవించుచున్న శ్రోతల కొరకు ఈ వాక్యభాగమును ఈ విధంగా క్రోడీకరించవచ్చు: యేసు తుదకు మీ హింసను తొలగించి, మీరు ఇకనెన్నడు హింసను అనుభవించని ఒక లోకములో మిమ్మును స్థిరపరుస్తాడు కాబట్టి ప్రోత్సహించబడుడి.

అయితే పేదరికము లేక ప్రకృతి వైపరీత్యము నుండి శ్రమను అనుభవించుచున్నవారికి, సారాంశము ఈ విధంగా ఇవ్వవచ్చు: యేసు మీ శ్రమను కొంత కాలము వరకు అనుమతించాడు, మరియు తుదకు మీకు కలిగిన నష్టముల కంటే ఉన్నతమైన రీతులలో ఆయన మిమ్మును దీవిస్తాడు.

సాధారణంగా, యేసు లోకమును జయించాడు అనే సత్యము ద్వారా మనము ప్రోత్సహించబడవచ్చు, మరియు శ్రమల మధ్య సమాధానమును పొందుకొనునట్లు మనము నిరీక్షణను కలిగియుండవచ్చు. అయితే మనమంతా విభిన్నమైన సమస్యల నుండి శ్రమను అనుభవిస్తాము కాబట్టి, విభిన్నమైన శ్రోతల యొక్క

అవసరతలకు పరిచర్య చేయునట్లు ఈ వాక్యభాగము యొక్క సంక్లిష్టమైన బోధను మనము విభిన్నమైన రీతులలో అనువర్తించుకోవాలి.

మరియు మనము సాంస్కృతిక భేదములను కూడా పరిగణలోనికి తీసుకోవాలి. ప్రతి సంస్కృతికి ఒక విభిన్నమైన చరిత్ర, విభిన్నమైన సామాజిక నిర్మాణము, విభిన్నమైన సంఘర్షించు మత దృష్టికోణములు, మరియు విభిన్నమైన బలములు మరియు బలహీనతలు ఉన్నాయి. బైబిలును అత్యంత ఉపయోగకరమైన మార్గములలో అనువర్తించుటకు, వారి యొక్క విభిన్నమైన పరిస్థితులలో విభిన్నమైన ప్రజల యొక్క అవసరతలను తీర్చు విధముగా పరిచర్య చేయు లేఖన సారాంశములను మనము కనుగొనాలి.

> బైబిలును బోధించుట మరియు పలు రకముల ప్రజలకు సువార్తను ప్రకటించుట సంఘ పరిచర్య యొక్క ధన్యతలలో ఒకటైయున్నది - బాగా చదువుకున్న ప్రజలు, అసలు విద్యలేని పామరులు, యౌవ్వనులు, వృద్ధులు, పలు రకముల పనులు చేయు ప్రజలు. అయితే ఇది చాలా సహనముతో కూడిన పని ఎందుకంటే తను వాక్యమును బోధించుచున్న ప్రజలను గూర్చి సేవకుడు ఒక అవగాహనను కలిగియుండాలి. నేను కనుగొనిన, ఈ విషయములో సహాయకరముగా ఉండదగిన రెండు విషయములు: మొదటిగా, "విషయములు స్పష్టమైయ్యాయా? అని సంఘములో ఉన్న ప్రజలను అడుగుట. మీకు అర్థమైయ్యిందా? చెప్పండి. ఈ మధ్య చేసిన ప్రసంగముల నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?" మరియు ఎల్లప్పుడూ ప్రజలతో మాట్లాడుట మాత్రమే కాదుగాని దేవుని వాక్యమునకు వారిచ్చు స్పందనలను ప్రజల యొద్ద నుండి వినాలి. యౌవ్వన పిల్లలకు తరచుగా సువార్తను బోధించుట కూడా చాలా సహాయకరముగా ఉంటుంది అని కనుగొన్నాను. వాస్తవానికి, సంఘ పరిచర్యలో చాలాసార్లు నేను పెద్దలకు బోధించు అదే ప్రసంగమును సరళమైన, క్లుప్తమైన రీతిలో పిల్లలకు కూడా బోధించాను, మరియు ఆ విధంగా సేవకుడు సరళత అను వరమును అభివృద్ధి చేసుకోవచ్చు. మరియు సువార్త వంటి ఒక ప్రాముఖ్యమైన విషయమును తెలియజేయుచున్నప్పుడు మనము సరళముగాను స్పష్టముగాను ఉండుటకు ప్రయత్నించాలి.
>
> — డా. ఫిలిప్ రైకెన్

> ప్రజలు విను విధముగా మన సందేశమును అనువర్తించుట చాలా ప్రాముఖ్యమైన విషయమైయున్నది. కుడి మరియు ఎడమ వైపు మెదడు ఉన్న ప్రజల దృష్ట్యా ఇలా చేయుట ఉపయోగకరముగా ఉంటుంది. ఉదాహరణకు, ఎడమ వైపు మెదడు ఉన్నవారు విశ్లేషణకు ప్రాధాన్యతనిస్తారు, మరియు వాస్తవముల మీద దృష్టిపెడతారు. కుడి వైపు మెదడు ఉన్నవారు కథలు మరియు వ్యక్తీకరణలు మరియు ఉదాహరణలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. మరియు నేను ఈ రెంటికి మధ్యలో ఉన్నట్లు అనిపిస్తుంది,

> **ఎందుకంటే నేను ఈ రెంటిని చేస్తాను. మరియు మీరు వెళ్లుచున్న సంస్కృతి మీద కూడా ఇది ఆధారపడియుంటుంది ఎందుకంటే లోకములోని కొన్ని ప్రాంతములలో కుడి వైపు మెదడుగలవారు ఎక్కువమంది ఉంటారు, మరికొన్ని చోట్ల ఎడమ వైపు మెదడు గలవారు ఎక్కువమంది ఉంటారు, మరియు అట్టి ప్రాంతములకు ఔచిత్యముగా మారుట మంచిది. యేసు దినములలో, లేఖన సత్యముకు మరియు ఇతర లేఖనములు, ఇతర అనుభవములకు మధ్య ఉండు అనుబంధములను వెదకుటకు ఆయన ప్రయత్నించాడు అను విషయము చాలా ఆసక్తికరమైనది: ఆకాశ పక్షులను చూడుడి; ఇది మార్గమున పోవుచున్న సమరయుని కథను పోలియున్నది. ఆయన ఎల్లప్పుడూ ఇలానే చేశాడు... మరియు ఆయన కుడి మరియు ఎడమ వైపు మెదడుగల శ్రోతలందరికి అనువర్తించుకున్నాడని నా ఆలోచన.**
>
> — డా. మ్యాట్ ఫ్రీడెమాన్

బైబిలును వ్యాఖ్యానించుచున్నప్పుడు, మనము ఎల్లప్పుడూ లేఖన భాగము యొక్క వాస్తవిక అర్థమును మరియు మన సమకాలీన శ్రోతల యొక్క అవసరతలను మనస్సులో ఉంచుకోవాలి. అనేక విధాలుగా, లేఖన పరిశోధన అనునది వాస్తవిక అర్థము మరియు మన సమకాలీన శ్రోతల మధ్య ఉన్న దూరము మధ్య వంతెనను నిర్మించుట అయ్యున్నది, తద్వారా బైబిలు భాగముల యొక్క సంపూర్ణ విలువ యొక్క లాభములను మనము పొందుకోవచ్చు. మనలో ఎవ్వరు కూడా దీనిని పరిపూర్ణముగా చేయలేరు. అయితే ఆయన సంఘమునకు యోగ్యమైన రీతులలో పరిచర్య చేయు బైబిలు సారాంశములలోనికి పరిశుద్ధాత్మ మనలను నడిపించగలడు అని మనము ఆయనను నమ్మవచ్చు.

## ముగింపు

అర్థమును కనుగొనుటను గూర్చిన ఈ పాఠములో మనము రెండు ముఖ్య ఆలోచనల మీద దృష్టిపెట్టాము: మనము రచయిత, పత్రము మరియు లేఖనము యొక్క శ్రోతలలో కనుగొను అర్థమునకు ప్రాముఖ్యమైన మార్గదర్శకములు; మరియు లేఖనములో నుండి మనము చేయగల పలు సారాంశములు.

కొన్నిసార్లు లేఖనములు అర్థము చేసుకొనుటకు కష్టమైనవిగా ఉంటాయని మనము ఒప్పుకోవాలి. అయితే శుభవార్త ఏమిటంటే, ఆయన వాక్యము యొక్క వాస్తవిక అర్థమును కనుగొనుటకు దేవుడు మనకు అనేక మార్గములను అనుగ్రహించాడు. ఆయన మనకు స్వయంగా లేఖనముల యొక్క పత్రములను ఇచ్చాడు, మరియు ఈ పత్రములలో మనకు అవసరమైన వ్యాకరణ మరియు సాహిత్య నేపథ్యము ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు లేఖనము యొక్క రచయితలు మరియు వాస్తవిక శ్రోతలను గూర్చిన సమాచారమును సేకరించుటకు ఆయన మనకు మార్గములను అనుగ్రహించాడు. అంతేగాక, లేఖనములోని ప్రతి భాగము యొక్క వాస్తవిక అర్థము ఎంత ఘనమైనది అంటే, మన జీవితములలోని ప్రతి దినమున దాని నుండి నూతనమైన మెళకువలను పొందుకోవచ్చు. మనము బైబిలును అధ్యయనం చేయుచుండగా ఈ విషయములను మనస్సులో ఉంచుకుంటే, లేఖనము యొక్క వాస్తవిక అర్థమును గూర్చి మనము ఇంకా ఎన్నో విషయములను కనుగొనవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.